మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :247 మంగళవారం జూన్ 30 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# తెరుచుకోని కార్యాలయం




- వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రారంభం చేస్తారా లేక ఎప్పుడు తాళం వేసే ఉంటుందా?
- అన్న సందేహాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.
- కార్యాలయం తరుచూ మూతపడి ఉండటం, అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం
- లక్షలు ఖర్చుపెట్టి వ్యవసాయాధి కార్యాలయం మరమ్మతులు పూర్తి అయిన ప్రారంభం కాని పరిస్థితి.
- కట్టించిప్రారంభించకపోవడంతో మండలంలో వ్యవసాయ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చెందుతున్నారు






మనప్రజాప్రతినిధి//కోహీర్,జూన్29: లక్షలు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు కోహీర్ మున్సిపల్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం గత కొద్ది నెలలుగా మూతపడింది. గతంలో పనిచేసిన సౌకర్యాలు లేని ఈ భవనానికి ప్రభుత్వం రూ. 10 లక్షలు మంజూరు చేసి మరమ్మతులు చేయించింది. అయితే పనులు పూర్తయిన తర్వాత కూడా అధికారులు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం ఉపయోగం లేకుండా పోయింది. తాత్కాలికంగా వ్యవసాయ శాఖ అధికారులు ఇతర కార్యాలయాల్లో




పనిచేస్తుండటంతో రైతులు అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేసిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడంపై స్థానిక రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :247 మంగళవారం జూన్ 30 2026, పేజీలు - 4 వెల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆమ్యామ్యాల మత్తులో మెదక్ స్థానం పటాన్‌చెరు

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం




**◆ఆమ్యామ్యాల మత్తులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ?**
**◆మెదక్ స్థానం పటాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కు అండదండలు మెండుగా ?**
**◆విచ్చలవిడిగా డాక్యుమెంట్ రైటర్ల రూల్స్..!**
**◆సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో దస్తావేజుల లేఖరి షాపుల నిర్వహణ...!**
**◆ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు 30.000 ముప్పయి వేల రూపాయల నుండి 50.000 యాభై వేల రూపాయలకు పైగా అక్రమ వసూళ్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి !**
**◆ప్రభుత్వ నిబంధనలు అమలు కాకపోవడం పై విమర్శలు :!**
**◆మెదక్ స్థానం పటాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంటు రైటర్లు భారీగా వసూళ్లు ?**
**◆సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పరిధిలో సిండికేట్ గా మారిన డాక్యుమెంట్ రైటర్లు !**
**◆నిద్ర మత్తులో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం ?**
**◆రిజిస్ట్రేషన్ అధికారుల తీరుపై గుప్పు మంటున్న విమర్శలు !**




(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మెదక్ స్థానం పటాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగారిజిస్ట్రేషన్ కోసం వచ్చే అప్లికెంట్స్ పై అదనపు భారం ! మెదక్ స్థానం పటాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హవా ?అధికారులంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి ?ఇక్కడ అలాంటి చర్యలు ఏమీ ఉండవు ?రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల ఇష్టరాజ్యం?ఏమైనా పెద్ద రిజిస్ట్రేషన్లు చేయాలంటే ఆ సబ్ రిజిస్ట్రార్ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయిఎలాంటి అధికార అనుమతులు లేకుండా డాక్యుమెంట్ రైటర్లు !ప్రజలను నయానో భయానో బెదిరించి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తున్నా మెదక్ స్థానం పటాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ?డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ వెనుక ఎవరు ?సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా ఎలా పెరిగింది !రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమ వసూళ్ల ఆరోపణల నిజ నిజాలు ఏమిటి ?ప్రభుత్వ నిబంధనలు ఎందుకు అమలు కావడం లేదు ?అధిక ప్రభుత్వ చలాన్లు ప్రజలపై అదనపు భారం !ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం !ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినట్లు వ్యవహరిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి !రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో అనధికారిక డాక్యు మెంట్ రైటర్ షాపులు వెంటనే తొలగించాలి !అక్రమ వసూళ్లపై సమగ్ర ▶విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు :ప్రజలకు సులభంగా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలందించాలి తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరుగుతున్న తీరుమారని ప్రభుత్వ అధికారులు ఈ కార్యాలయంలో అవినీతి అధికారులు కానీ విజిలెన్స్ అధికారులు నిఘాను వహించి సబ్ రిజిస్ట్రార్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానికం వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :247 మంగళవారం జూన్ 30 2026, పేజీలు - 4 వెల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఓటరు జాబితాపై కవిత ప్రశ్నలు



- ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- కొడంగల్‌లో డూప్లికేట్ ఓట్లపై అనుమానాలు
- ఇంటర్‌స్టేట్ ఓటర్లపై సమగ్ర విచారణ కోరిన టీఆర్ఎస్

హైదరాబాద్, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై పలు సందేహాలు వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో టీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాల సవరణలో పారదర్శకత ఉండాలని, ఎన్నికల సంఘం అన్ని ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని కవిత ఆరోపించారు. కర్ణాటకలోని సెడం నియోజకవర్గానికి చెందిన సుమారు 11 వేల మంది ఓటర్లు కొడంగల్ ఓటరు జాబితాలో కూడా ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించామని చెప్పారు. కొడంగల్‌లో మొత్తం 22 వేలకుపైగా డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని, వాటిపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై ఇలాంటి ఓట్లు ప్రభావం చూపే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో ఏడు వేలకుపైగా ఓట్లను తొలగించగా, కొడంగల్‌లో మాత్రం కేవలం 808 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత పేర్కొన్నారు. ఈ 2

# ప్రపంచాన్ని కలవరపెడుతున్న...




- నిందితుడి ఆస్తులపై పోలీసుల ఆరా
- తక్కువ జీతంతో విలాసవంతమైన జీవనం
- బ్యాంకు లావాదేవీలు, ఆస్తులపై దర్యాప్తు ముమ్మరం

లక్నో, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం కేసు దర్యాప్తులో ఉత్తరప్రదేశ్ పోలీసులకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో అరెస్టైన అనుకల్ప్ మిశ్రా అనే నిందితుడి ఆస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అతడి ఆదాయానికి మించిన స్థాయిలో ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించిన పోలీసులు, వాటి మూలాలపై లోతుగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు ప్రకారం 22 ఏళ్ల అనుకల్ప్ మిశ్రా నెలకు సుమారు రూ.15 వేల జీతం మాత్రమే పొందుతున్నప్పటికీ, 2

# శిల్పకళా వేదికలో... రైతు భరోసా సదస్సు

- జూన్ 30న సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా రైతుల భాగస్వామ్యం
- వర్షాల కారణంగా మధిర సభ రద్దు

హైదరాబాద్, జూన్ 29 (మన ప్రజాప్రతినిధి): తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సును జూన్ 30న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించనున్నారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో రైతు ఆశీర్వాద సభగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, వర్షాల కారణంగా ఆ సభను రద్దు చేసింది.


2

# అధికారులతో సీఎం విజయ్ సమావేశం




- పరిపాలన, శాంతిభద్రతలపై సమీక్ష
- సమర్థవంతమైన పాలనపై అధికారులకు దిశానిర్దేశం
- సచివాలయంలో జిల్లా స్థాయి అధికారుల సదస్సు

2

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

- సేవల సరళీకరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి
- మూడు నెలల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి గడువు




అమరావతి, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమరావతి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన, ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి అన్ని ప్రక్రియలను సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే శాఖల్లో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. సమీక్షలో భాగంగా ప్రస్తుతం 11 కీలక ప్రభుత్వ సేవల్లో అనవసర ప్రక్రియలను తగ్గించి సేవలను సరళీకరిస్తున్నట్లు అధికారులు వివరించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేలా ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు 'మనమిత్ర' వాట్సాప్ సేవలను విస్తరించాలని, వాయిస్ మెసేజ్‌ల రూపంలో వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను 2

# మిషన్ జ్యోతిర్గమయకు శ్రీకారం

- మత్తు వ్యసన బాధితులకు పునరావాసం, ఉపాధిపై దృష్టి
- విశాఖ సిటీ పోలీసుల వినూత్న కార్యక్రమం
- సమాజంలో గౌరవప్రదమైన జీవనానికి చేయూత

విశాఖపట్నం, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): మత్తు వ్యసనాలకు బానిసైన వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడంతో పాటు వారికి పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో విశాఖపట్నం సిటీ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన 'మిషన్ జ్యోతిర్గమయ' కార్యక్రమాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చితో కలిసి ఆమె ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ మత్తు వ్యసనాల నుంచి యువతను దూరం చేయడం మాత్రమే కాకుండా, 2

# అఫ్గాన్‌పై పాక్ భీకర వైమానిక దాడులు

- 'డబుల్ ట్యాప్' దాడులపై తీవ్ర వివాదం
- ఉగ్రవాదులే లక్ష్యమన్న పాకిస్థాన్
- అమాయక పౌరులే బలయ్యారన్న అఫ్గానిస్థాన్

ఇస్లామాబాద్, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): అఫ్గానిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ సైన్యం నిర్వహించిన వైమానిక దాడులు మరోసారి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచాయి. పక్తియా, పక్తికా, కునార్ ప్రావిన్స్‌లలో ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. ఈ దాడుల్లో 29 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఇస్లామాబాద్ పేర్కొనగా, అమాయక పౌరులు మరణించారని అఫ్గానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. దాడుల్లో అత్యంత వివాదాస్పదంగా మారింది 'డబుల్ ట్యాప్' వ్యూహం. మొదటి వైమానిక దాడి అనంతరం శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు స్థానికులు, సహాయక సిబ్బంది చేరుకున్న 2

# ఓటరు జాబితాపై కవిత ప్రశ్నలు

మెదటి పేజీ తరువాయి



వ్యత్యాసానికి కారణమేంటో ఎన్నికల సంఘం ప్రజలకు వివరించాలని కోరారు. ఓటర్లను తొలగించే ముందు ఎన్నికల నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేశారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇంటర్‌స్టేట్ డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించే వ్యవస్థ ఎన్నికల సంఘం వద్ద ఉందా లేదా అన్నది స్పష్టం చేయాలని కవిత అన్నారు. అలాంటి వ్యవస్థ లేకపోతే భారీ వ్యయంతో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల ఆశించిన ఫలితాలు రావని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండే విధంగా 'వన్ నేషన్‌వన్ ఓటు' విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.దేశంలో రాష్ట్రాల మధ్య వలసలు, సంచార జాతుల ఓటర్ల నమోదు, డూప్లికేట్ ఓట్ల నివారణ వంటి అంశాలపై ఎన్నికల సంఘం శాశ్వత విధానాన్ని రూపొందించాలని కవిత కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం పేరుకే కాకుండా దేశవ్యాప్తంగా పారదర్శక ఓటరు జాబితాల రూపకల్పనకు ఉపయోగపడాలని అన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు ఉండేలా, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండకుండా సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త రాజకీయ పార్టీగా తమకు స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు అత్యంత ముఖ్యమని కవిత పేర్కొన్నారు. తాము లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్ర సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాల తయారీపై ప్రజల్లో ఎలాంటి సందేహాలు లేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# విరాళాల కేసులో కొత్త కోణాలు

మెదటి పేజీ తరువాయి



ఇటీవల అయోధ్యలో రూ.65 లక్షల విలువైన ఇంటిని కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా తన స్వగ్రామంలో ఫార్మ్‌హౌస్ నిర్మించడంతో పాటు ఖరీదైన ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. తాజాగా మరో విలాసవంతమైన కారు కొనుగోలు ప్రక్రియ కూడా ప్రారంభించినట్లు సమాచారం.మూడేళ్ల క్రితమే ఆలయానికి సంబంధించిన ఉద్యోగంలో చేరిన వ్యక్తి ఇంత తక్కువ సమయంలో ఇంత భారీ ఆస్తులు ఎలా సంపాదించాడన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అతడి ఆదాయం చట్టబద్ధమైన మార్గాల ద్వారానే వచ్చిందా లేదా విరాళాల దుర్వినియోగంతో సంబంధం ఉందా అనే అంశాలపై అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నారు. నిందితుడి నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు బృందం బ్యాంకు ఖాతాలు, స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, ఇతర ఆర్థిక రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తోంది. ఇటీవల అతడు నిర్వహించిన ఖరీదైన ధార్మిక కార్యక్రమాల ఖర్చులపై కూడా ఆరా తీస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితిలో అకస్మాత్తుగా వచ్చిన మార్పులపై స్థానికుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు.ఈ కేసులో అరెస్టైన ఇతర నిందితుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఎవరికైనా ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయా, విరాళాల నిధులతో సంబంధం ఉందా అనే అంశాలపై సమగ్ర విచారణ కొనసాగుతోంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ఆలయ నిధుల నిర్వహణపై కూడా విచారణ సంస్థలు దృష్టి సారించాయి. ఈ వ్యవహారంలో బాధ్యులెవరో పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం తేలనుంది. నిందితులపై లభించే ఆధారాల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని

# ప్రపంచాన్ని కలవరపెడుతున్న...

## తాజా పరిణామాలు



- గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు..!
- అమెరికా స్థావరాలే లక్ష్యమని టెహ్రాన్ ప్రకటన
- మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధ భయం..
- ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

డెస్క్, జూన్ 29 (మనప్రజాప్రతినిధి): అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తత మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఇరాన్ కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులు జరిపినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. అమెరికా ఇటీవల ఇరాన్‌పై జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. దీంతో ఇప్పటికే సున్నితంగా ఉన్న మధ్యప్రాచ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. కువైట్ అధికారులు తమ వైమానిక రక్షణ వ్యవస్థ రెండు బాలిస్టిక్ క్షిపణులను విజయవంతంగా అడ్డుకుందని తెలిపారు. బహ్రెయిన్‌లో కూడా వైమానిక హెచ్చరికలు జారీ చేసి

3

# శిల్పకళా వేదికలో... రైతు భరోసా సదస్సు

మెదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు మార్చి నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.జూన్ 30న సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రైతు భరోసా పథకం అమలుకు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ప్రక్రియపై ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నాయి.రాష్ట్రంలోని అన్ని జిల్లాల రైతులు, రైతు వేదికల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, వర్చువల్ విధానంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రాలు, మండల స్థాయిలో ప్రత్యేక ప్రసార ఏర్పాట్లు చేసి ఎక్కువ మంది రైతులు కార్యక్రమాన్ని వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు పథకం అమలుపై పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. వర్షాల కారణంగా మధిరలో సభ నిర్వహించడం సాధ్యంకాకపోవడంతో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిల్పకళా వేదికలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమానికి వచ్చే రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు భద్రత, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చే రైతుల రాకపోకలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను కూడా కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లను తుది దశకు తీసుకెళ్లాయి. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సదస్సు తెలంగాణ వ్యవసాయ రంగంలో కీలక ఘట్టంగా నిలవనుంది.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

మెదటి పేజీ తరువాయి




కార్యాలయాల్లో కూర్చొని కాకుండా క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు సెక్రటరీలు నెలకు మూడు రోజులు, శాఖాధిపతులు ఆరు రోజులు, జిల్లా కలెక్టర్లు ఎనిమిది రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారంపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు మూడు వేల ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉన్నట్లు గుర్తించామని అధికారులు వివరించగా, రాబోయే మూడు నెలల్లో టెలికాం సంస్థలతో సమన్వయం చేసుకుని సమస్యను పూర్తిగా పరిష్కరించాలని చంద్రబాబు స్పష్టమైన గడువు విధించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన డిజిటల్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న 'నవచేతన' కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 33,949 మంది చిన్నారులకు శారీరక, మానసిక ఎదుగుదలపై స్క్రీనింగ్ నిర్వహించినట్లు అధికారులు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ఇళ్ల వద్దకే వెళ్లి పిల్లల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధానాన్ని మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ఈ కార్యక్రమం కీలకంగా మారాలని ఆకాంక్షించారు. సమీక్ష సమావేశానికి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీతో పాటు ప్రతినిధులు హాజరయ్యారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతికత వినియోగంపై ఆర్టీజీఎస్ అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వగా, సీఎం ఆర్టీజీఎస్ పనితీరును అభినందించారు. సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను వీలైనంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మిషన్ జ్యోతిర్గమయకు శ్రీకారం

మెదటి పేజీ తరువాయి




ఇప్పటికే వ్యసనాల బారినపడిన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వారికి ఆత్మవిశ్వాసం కల్పించి, సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా మత్తు విముక్తి పొందిన వారికి పునరావాసంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించే సమగ్ర కార్యక్రమాన్ని విశాఖ సిటీ పోలీసులు ప్రారంభించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. వ్యసనాల నుంచి బయటపడిన వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక పునరావాసం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, అదే సమయంలో బాధితులను సమాజంలో తిరిగి నిలబెట్టేందుకు మానవీయ దృక్పథంతో కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి చెప్పారు. యువత మత్తు వ్యసనాలకు దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు శాఖకు సూచించారు.విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, మిషన్ జ్యోతిర్గమయ ద్వారా మత్తు వ్యసనాల నుంచి బయటపడిన వారికి అవసరమైన వైద్య, మానసిక, సామాజిక సహాయంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. బాధితులు తిరిగి వ్యసనాల బారిన పడకుండా నిరంతర పర్యవేక్షణ కూడా ఉంటుందని వివరించారు. మత్తు రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి అనిత పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖ సమిష్టిగా పనిచేస్తేనే మత్తు వ్యసనాలను పూర్తిగా నిర్మూలించగలమని ఆమె పేర్కొన్నారు. 'మిషన్ జ్యోతిర్గమయ' రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన కార్యక్రమంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రపంచాన్ని కలవరపెడుతున్న తాజా పరిణామాలు




ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇరాన్ మాత్రం తమ లక్ష్యం గల్ఫ్ దేశాలు కాదని, అక్కడ ఉన్న అమెరికా సైనిక స్థావరాలేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్, కువైట్ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రాంతీయ భద్రతకు ముప్పుగా అభివర్ణించాయి. ఇదే సమయంలో అమెరికా కూడా ప్రతిదాడులు కొనసాగిస్తోంది. హోర్ముజ్ జలసంధి సమీపంలో ఇరాన్‌కు చెందిన డ్రోన్, క్షిపణి ప్రయోగ కేంద్రాలపై దాడులు చేసినట్లు ప్రకటించింది. ఈ పరిణామాల ప్రభావంతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలు తగ్గినట్లు సమాచారం. చమురు ధరలు పెరిగే అవకాశాలపై అంతర్జాతీయ మార్కెట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా ఆగిపోలేదు. మధ్యవర్తిత్వ దేశాల సహకారంతో చర్చలు కొనసాగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే తాజా క్షిపణి, డ్రోన్ దాడులు ఆ శాంతి ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. చిన్న ఘటన కూడా విస్తృత ప్రాంతీయ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని భద్రతా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘర్షణలపై ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, గల్ఫ్ దేశాలు, ఇతర అంతర్జాతీయ శక్తులు ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరుతున్నాయి. అయితే దాడులుప్రతిదాడులు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొంటుందా, లేక ఈ సంక్షోభం మరింత విస్తరిస్తుందా అన్నది ఇప్పుడు ప్రపంచాన్ని కలవరపెడుతున్న ప్రధాన ప్రశ్నగా మారింది.

# అఫ్ఘాన్‌పై పాక్ భీకర వైమానిక దాడులు




సమయంలో అదే ప్రాంతంపై మరోసారి దాడులు జరిగినట్లు అఫ్ఘాన్ అధికారులు ఆరోపించారు. ఈ రెండో దాడిలోనే మరణాలు, గాయాల సంఖ్య భారీగా పెరిగినట్లు వారు వెల్లడించారు. ఈ విధానం అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు గురవుతోంది. పాకిస్థాన్ మాత్రం తమ దాడులు పూర్తిగా ఉగ్రవాద సంస్థలపైనే జరిగాయని స్పష్టం చేసింది. ఇటీవల కరాచీలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. జమాత్-ఉల్-అహ్రార్, తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్‌కు చెందిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, 29 మంది మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. అఫ్ఘానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం మాత్రం పాకిస్థాన్ వాదనలను పూర్తిగా ఖండించింది. దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా కనీసం 36 మంది పౌరులు మరణించారని, 160 మందికిపైగా గాయపడినట్లు తెలిపింది. తమ భూభాగంలో ఉగ్రవాదులకు ఆశ్రయం లేదని, నివాస ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ దాడులు నిర్వహించిందని ఆరోపించింది. 2021లో తాలిబన్‌లు అఫ్ఘానిస్థాన్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ తరచూ అఫ్ఘాన్ భూభాగంలో పనిచేస్తున్న మిలిటెంట్ గుంపులను కారణంగా చూపుతుండగా, కాబూల్ ప్రభుత్వం ఈ ఆరోపణలను నిరంతరం ఖండిస్తోంది. ఇటీవల నెలల్లో సరిహద్దు ఘర్షణలు మరింత తీవ్రరూపం దాల్చి పలు దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకున్నాయి. తాజా ఘటనతో ప్రాంతీయ భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ సమాజం ఇరు దేశాలు సంయమనం పాటించాలని, దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుతోంది. అయితే సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉండటంతో భవిష్యత్తులో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

## సర్పంచ్ ఎస్. సంగీత నిలేశ్






మన ప్రజాప్రతినిధిదినపత్రిక //కంగ్టి మండలంలోని సుకల్తీర్ గ్రామంలో సోమవారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు 50 శాతం సబ్సిడీతో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల కోఆర్డినేటర్ మహానంద ఆధ్వర్యంలో నెల రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు గ్రామ సర్పంచ్ ఎస్. సంగీత నిలేశ్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా సొంతంగా ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కుట్టు వృత్తిని ఉపాధిగా మార్చుకుని సొంత వ్యాపారాలు ప్రారంభించి కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ధైర్యంగా ముందుకు సాగుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా గ్రామ మహిళలకు 30 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. శిక్షకురాలు రేణుక, శిక్షణ పొందిన మహిళలు, కార్యక్రమాన్ని గ్రామానికి తీసుకొచ్చిన మండల కోఆర్డినేటర్ మహానందకు, అలాగే సహకరించిన గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన శిక్షకురాలు రేణుక, మండల కోఆర్డినేటర్ మహానంద, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, శిక్షణ పొందిన మహిళలు మరియు గ్రామ పెద్దలను సర్పంచ్ ఎస్. సంగీత నిలేశ్ తన స్వీయ ఖర్చుతో, గొప్ప మనసుతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సంతోష్, వీవో లీడర్లు కాంతమ్మ, చుక్కమ్మ, శిక్షకురాలు రేణుక, శిక్షణ పొందిన మహిళలు, గ్రామ పెద్దలు రాజు, మహిళా సంఘాల సభ్యులు, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సీఎం విజయ్ సమావేశం




చెన్నై, జూన్ 29 (మనప్రజా ప్రతినిధి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ ఆదివారం చెన్నై సచివాలయంలోని నామక్కల్ కవిగ్నర్ మాళిగైలో నిర్వహించిన జిల్లా కలెక్టర్లు, పోలీసు శాఖ ఉన్నతాధికారుల సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, శాంతిభద్రతలను పటిష్ఠంగా అమలు చేయడం వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు పురోగతి, జిల్లా స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాల వారీగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం, సమర్థ పరిపాలన, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ పిలుపునిచ్చారు.

# మహిళలు అన్ని రంగాల్లో చైతన్యంగా ముందుకు సాగుతున్న సమాఖ్య




నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధిదినపత్రిక )మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సంస్కృతికంగా లక్ష్యంగా తెలంగాణ మహిళా సమాఖ్య ముందుకు సాగుతుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో తెలంగాణ మహిళా సమాఖ్య నేరేడుచర్ల మండలం మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమెమాట్లాడుతూ.... ఈ దేశంలో మహిళలకు ఒక సంఘం ఉండాలని ఆలోచన చేసి ఏర్పాటు చేసిన మొట్టమొదటి సంఘం భారత జాతీయ మహిళా సమాఖ్య అని అందులో ఎందరో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన ప్రఖ్యాత తెలంగాణ పోరాటంలో పాల్గొన్న మహిళలకు నెలవైందని, మహిళా బిల్లులో 50% రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక సంస్థల్లో మహిళా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారిపట్ల ఎవరూ పెత్తనం చేయరాదని మహిళలు స్వేచ్ఛగా పరిపాలన కొనసాగిస్థారన్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ఉదహరించారు. తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉత్పతల కోటమ్మ మాట్లాడుతూ.... సమాజంలో సగభాగవైన మహిళలు సామాజిక బాధ్యతను గుర్తెరిగి మసులుకోవాలని, ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఘన చరిత్ర మహిళలది అని, నింగిలో సగం నేలలో సగం మేని లో సగం లాగా సమాజ అభివృద్ధిని మహిళలు ఆకాంక్షించాలని ఆమె అన్నారు మహాసభకు ఏ లక్ష్మి అధ్యక్షత వహించగా మహాసభలో మండల గౌరవాధ్యక్షురాలు రావిరాల భ్రమరాంబ కోటమ్మ,, మంగ,, నారాయణమ్మ, పల్లవి, పాల్గొన్నారు

# చుంచనకోటలో అంగన్వాడీ పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం



మన ప్రజాప్రతినిధిదినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,చుంచనకోట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చదువుకునే చిన్నారులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో యూనిఫామ్స్ పంపిణీ చేయడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గీత,షబానా, అంగన్వాడీ టీచర్ బాల నరసవ్వ పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధి, పోషకాహారం,ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వారు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న గుడ్లు,బాలామృతం వంటి పోషకాహార పదార్థాలు పూర్తిగా పోషక విలువలతో కూడినవని,వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం,చదువు పట్ల తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. అలాగే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరఫున కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ద్వారా గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు యూనిఫామ్స్ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# ఎనిమిది మంది ఏఆర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి.ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి. కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.మితాయి పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న నంద కిషోర్, నాగరాజు, షేక్ రఫీ, రమేష్, కె సతీష్, ఎం సతీశ్, క్రాంతి, రవి నాయక్ లు ఎనిమిది మంది ఏఅర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల,





కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఎస్పీతో పాటు వెంట ఆర్.ఐ జానయ్య ఎఆర్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా :సూర్యాపేట జిల్లా పోలీస్సెలవు దినాల్లోనూ నిరంతరాయంగా సూర్యాపేట జిల్లా పోలీసుల సేవలు.ఆదివారం రోజున 90 డయల్ 100 కాల్స్.సగటున 5.12 నిమిషాల్లో బాధితుల వద్దకు వెళ్లిన పోలీసులు. సూర్యాపేటప్రజల రక్షణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ప్రజల భద్రత, రక్షణే ప్రథమ కర్తవ్యంగా సెలవు దినాల్లోనూ సైతం రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తోంది. జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాలతో క్షేత్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగుతుంది. గడిచిన ఆదివారం (జూన్ 28) ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 'డయల్ 100' ద్వారా పోలీసులకు 90 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై సూర్యాపేట జిల్లా పోలీసులు అత్యంత వేగంగా స్పందించారు. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సగటున కేవలం 5.12 నిమిషాల వ్యవధిలోనే రెస్పాన్స్ టీమ్స్ బాధితుల వద్దకు చేరుకొని తగిన సహాయం అందించాయి. జిల్లాలో డయల్ 100 పిర్యాదులపై బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పటిష్టంగా పనిచేస్తున్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేలా ఈ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటున్నాయి. సిబ్బంది పనితీరును, జిల్లాలోని భద్రతా పరిస్థితులను పోలీస్ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా పోలీసు సేవలను వినియోగించుకోవాలని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఏడుపాయల వనదుర్గ ఆలయానికి రూ.7 కోట్ల వరం 12 కాటేజీల నిర్మాణానికి నిధుల మంజూరు

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చొరవ ఫలితం: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ ఉద్దీన్

మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 29:మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.7 కోట్ల నిధులు మంజూరుకావడం హర్షణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ ఉద్దీన్ అన్నారు. ఆలయ ప్రాంగణంలో 12 కాటేజీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం ద్వారా భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు రవి, అశోక్ రెడ్డితో కలిసి మాట్లాడిన ఆయన, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఏడుపాయల ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకునే ఈ క్షేత్రంలో వసతి సౌకర్యాల కొరతను గుర్తించిన ఎమ్మెల్యే రూ.7 కోట్లతో 12 కాటేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని చెప్పారు.భవిష్యత్తులో కూడా ఆలయ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హఫీజ్ ఉద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో పాటు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సదాశివపేట సరస్వతి శిశు మందిరంలో నూతన అంతస్తుప్రారంభం

**-శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధికి రోటరీ క్లబ్ నిరంతర సహాయ సహకారాలు**

**-లేక్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రాజశేఖర్ వోదెల**

**-సదాశివపేట సరస్వతి శిశు మందిరంలో నూతన అంతస్తుప్రారంభం**

**-ప్రాజెక్టును స్పాన్సర్ చేసిన ప్రీమియర్ ఎనర్జీస్ డైరెక్టర్ చిరంజీవి సదాశివపేట**



సదాశివపేట్ టౌన్ రిపోర్టర్ జూన్ 28 (మన ప్రజా ప్రతినిధి) :సమాజంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధిలో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు రాజశేఖర్ వదెల, తెలిపారు. సదాశివపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రభు ఓదెల,మాట్లాడుతూ.. గతంలో ఈ స్కూల్‌కు టాయిలెట్ల సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. అదే సమయంలో పాఠశాలకు అవసరమైన అదనపు అంతస్తును నిర్మించాలని సంకల్పించామని, నేడు ఆ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు.ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించిన ప్రీమియర్ ఎనర్జీస్ డైరెక్టర్ చిరంజీవి, మాట్లాడుతూ.. విద్యార్థుల వికాసానికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టును స్పాన్సర్ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. పాఠశాలలోని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, మంచి వాతావరణం కలిగిన ఈ పాఠశాల భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ కార్యదర్శి శివాని , నీలిమ ఓదెల , సదాశివపేట రోటరీ క్లబ్ అశోక్ బుస కార్యదర్శి , ఎల్ క్లైడ్ కార్యదర్శి రాచన్న స్వామి , కోశాధికారి వేణు , సర్వీస్ డైరెక్టర్ చేల మల్లన్న , చిలుకూరి నరేందర్ , ప్రవీణ్ గారు, అన్నపూర్ణ , సుధీర్, పాల్గొన్నారు.అలాగే పాఠశాల సమితి అధ్యక్షులు రామకృష్ణ , పాఠశాల కమిటీ అధ్యక్షులు అశోక్ , కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , సరాపు శ్రీనివాస్ , కోదూరు అంజయ్య,పాఠశాల ప్రధానాచార్యులు సంగమేశ్వర్,మరియు ఇతర కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# చేగుంట లో మట్టి మాఫియా....!

**జేసీబీ తొ తవ్వకాలు.. యథేచ్ఛగా ట్రాక్టర్ తొ తరలింపు**

**ప్రభుత్వ పనుల నెపంతో చెరువు లను పిండి చేస్తున్న అక్రమార్కులు**

**ఎలాంటి అనుమతులు, రాయల్టీ ఫీజులు లేకుండానే వేల టన్నుల మట్టి రవాణా**

**రాత్రింబగళ్లు అక్రమ తవ్వకాలు జరుగుతున్నా,అధికారుల మౌనం**



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 29,:చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామం లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వఆస్తులను, ప్రకృతి మూలాలను కొల్లగొడుతూ వేల లక్షల విలువైన సహజ సంపదను,అక్రమార్కులు స్వాహా చేస్తున్నారు. పెద్ద శివనూర్ గ్రామం లోని ఊర చెరువు నుండి గత 10 రోజుల నుండి కొంతమంది స్వార్థపరులు, ప్రభుత్వ కాలువను పుడ్చివేసి,ప్రైవేట్ భూమి వరకు, భారీగా అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా సాగిస్తూ ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నాయనే అబద్ధపు ప్రచారంతో రోజుకు వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ, లక్షల రూపాయల ప్రభుత్వఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ అక్రమ దందాపై స్థానిక శ్రేణులు తిరగబడటంతో మట్టి మాఫియా బాగోతం బట్టబయలైంది. ▶ **నిరంతరాయంగా దోపిడీ** సాధారణంగా ప్రభుత్వ భూముల నుంచి లేదా చెరువుల నుంచి మట్టినితరలించాలంటే, మైనింగ్ మరియురెవెన్యూ శాఖల నిబంధనల ప్రకారం రాయల్టీ చార్జీలు ప్రభుత్వానికి చెల్లించి, ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ, ఈ దందాలో ఎలాంటి ఫీజులు చెల్లించకుండానే, ఎటువంటిఅనుమతి పత్రాలు లేకుండానేగతవేల టన్నులమట్టిని తరలిస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగించారు. ప్రభుత్వజానాకు చేరాల్సిన రాయల్టీని నొకేస్తూ, పచ్చని గుట్టలను బోడి గుట్టలుగా మారుస్తూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. ▶ **రాత్రింబగళ్లు తవ్వకాలు జరుగుతున్నా.** పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది ట్రాక్టర్ , జేసీబీలతో అక్రమంగా తవ్వకాలు జరుపుతూ మట్టిని తరలిస్తున్నారనిస్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.కళ్లెదుటే ఇంత పెద్ద ఎత్తున అక్రమ రవాణా సాగుతుంటే బాధ్యత గల అధికారులు నిద్రపోతున్నారా? లేక అక్రమార్కులకుకొమ్ముకాసున్నారా? అని ప్రశ్నిసున్నారు. ▶ **ట్రక్టర్ పై తరలిస్తే కసులు** పెట్టి వేధించే అధికారులు, ఇంత పెద్ద ఎత్తున చెరువు లను మింగేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శించారు.రవాణా జరుగుతున్న సమయంలోనే మీడియా వారు రెవెన్యూ జి పి ఓ అధికారి శ్రీకాంత్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి హరిప్రసాద్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 29:రైతు భరోసా కొరకు, కొత్తగా పట్టాదార్ పాస్ బుక్కులు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని చేగుంట మండల వ్యవసాయ అధికారి ఎం,హరిప్రసాద్ తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు చేసుకోవ డానికి పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా సంబంధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు జోడించి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని అన్నారు, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జూలై 05 అని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు



# జనగామ అభివృద్ధి పనుల్లో జాప్యం సహించం..

-వారం రోజుల్లో పనులు మొదలు పెట్టాలి
-లేదంటే మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపడతాం.
-ఇరవై లక్షల ఇళ్ల హామీ ఏమైంది?.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే పల్లా
-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను రాజకీయాలకు అతీతంగా చేపట్టాలి.
-గుడిసెల్లో ఉండే నిరుపేదలు,వికలాంగులు,ఒంటరి మహిళలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.
-ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హులకు చోటు ఉండొద్దు.
-ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా బాధ్యతగా పనిచేయాలి.
-నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దక్కేలా జాబితాలు సిద్ధం చేయండి.
-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జనగామ పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం నిర్వ హించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ అభివృద్ధి పనులు,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.సమావేశం ప్రారంభానికి ముందు తెలంగాణ ఉద్యమ గాయకుడు,బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ స్ఫూర్తిదాయక నాయకుడు దివంగత సాయి చంద్ మూడో వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. సాయిచంద్ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజల్లో చైతన్యం నింపారని, ఆయన లేని లోటు ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మె ల్యే ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం నాయకులతో కలిసి నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జనగామ మున్సిపాలిటీకి పద్దెనమీది కోట్ల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చిన ప్పటికీ,ప్రభుత్వం మారిన తర్వాత నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరిగింది.ఎన్నికలకు ముందు పనులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి సీతక్క చేత ప్రారంభోత్సవాలు చేయించినా,ఇప్పటి వరకు ఒక్క కాంట్రాక్టర్ కూడా పనులు చేపట్టలేదని విమర్శించారు.వారం నుంచి పది రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.పట్టణంలో పరిశుభ్రత పూర్తిగా దెబ్బతింది.మున్సిపల్ కౌన్సిలర్లే స్వయంగా కాలువలు శుభ్రం చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకర మన్నారు.వెంటనే మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి, స్పందించకపోతే వందలాది మందితో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జనగామ నియోజకవర్గానికి సుమారు పద్నాలుగు వందల ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టామని గుర్తు చేశారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల మంజూరుపై ప్రజలను తప్పు దోవ పట్టిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇచ్చామని చెప్పడం పూర్తిగా వాస్తవ విరుద్ధమన్నారు.గతంలో మంజూరైన ఇళ్ల సంఖ్య రెండు లక్షల అరవై వేలు,దాటలేదని,అందు లో కూడా సుమారు రెండు లక్షల ఇళ్ల పనులే ప్రారంభమయ్యాయని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇరవై లక్షల ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. మూడేళ్లు పూర్తవుతున్నా ఆ హామీని అమలు చేయ లేదని విమర్శించారు.రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే అవకాశం ఉంది.పాత లబ్ధిదారులు,గుడిసెల్లో నివసించే నిరుపేదలు, వికలాంగులు,ఒంటరి మహిళలు వంటి నిజమైన అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కౌన్సిలర్లు,పార్టీ నాయకులు రాజకీయాలకు అతీతంగా అత్యంత పేదలను గుర్తించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలి.ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆదేశించారు.

# ఏడో వార్డులో లో వోల్టేజ్ పరిష్కారం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డు రాజీవ్ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా లో ఓల్టేజి సమస్యను స్థానిక కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ గుర్తించి విద్యుత్ శాఖ అధికారులతోటి సమన్వయంతో సమస్య పరిష్కారానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కృషి చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆడెపు చంద్రయ్య,పోతుగంటి యాదగిరి, వేముల నరసింహులు,పోలోజు ఆంజనేయులు,పాక శీను,నీలం వినయ్,శని గారి రాములు,జోగు శ్రీధర్,విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు ఖమ్మంప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



# SIR ప్రక్రియ విజయవంతానికి బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

-ప్రతి అసలైన ఓటరికి ఎన్యూమరేషన్ ఫామ్ నింపడంలో ప్రజలకు సహకరించాలి
-ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలి
-ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలి..
-సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
-SIR ప్రక్రియపై బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,దిశానిర్దేశం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ SIR కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జన గామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,పిలుపునిచ్చారు. సోమవారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణతో పాటుSIR ప్రక్రియ,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ,ఎన్యూమరేషన్ ఫామ్ నింపే విధానంపై కీలక సూ చనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, బూత్ లెవల్ ఏజెంట్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ..ఎన్యూమరేషన్ ఫామ్ లను సక్రమంగా నింపడంలో సహకరించాలని కోరారు.బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి రెండు ప్రీ-ప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందజేస్తారు.వాటిలో ఒకదాన్ని పూర్తి చేసి బి ఎల్ ఓ.కు ఇవ్వాలని, మరో కాపీని రసీదుగా భద్రపరుచుకోవాలి.ఫామ్‌లో ఓటరు పేరు, తండ్రి లేదా భర్త పేరు, పుట్టిన తేదీ, పూర్తి చిరునామా,ఈ పిక్ నంబర్ వంటి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.కుటుంబంలోని ఓటర్ల వివరాలను ఒకే చోట నమోదు చేసే ఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని,2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా పరిగణిస్తారని వివరిం చారు.ఆధార్‌లో ఉన్న వివరాలకు అనుగుణంగానే ఫామ్‌ను నింపాలి. అవసరమైన డిక్లరేషన్‌పై సంతకం చేయాలని సూచించారు.అలాగే పద్దెనమీది సంవత్సరాలు పూర్తిచేసుకున్న కొత్త ఓటర్ల కోసం బి ఎల్ ఓ. అందించే ఫామ్6ను కూడా తప్పనిసరిగా నింపి సమర్పించాలి.జూలై 24 వరకు ఇంటింటి వెరిఫికేషన్,ఫామ్‌ల సేకరణ జరుగు తుంది. జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల అవుతుంది.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ ఉంటుంది.అక్టోబర్ 1, 2026న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారని వివరిం చారు.ఓటర్లు ఆఫ్‌లైన్‌తో పాటు ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొత్తగా వచ్చినSIR విధానం ద్వారా ఓట్లన్నింటినీ సరిచూస్తున్నారు. ఎవరి ఓటైనా తొలగించ బడిందా,చనిపోయిన వారి వివరాలు ఉన్నాయా,డబుల్ ఓట్లు ఉన్నాయా అనేది చెక్ చేస్తున్నారు. గ్రామంలో ఓటు లేకపోతే మనిషి బతికున్నా చనిపో యిన వారితో సమానంగా చూస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ దీూ1, దీూ2ల వెంటపడి ఓటు ఉండేలా చూసుకోవాలి.కాబట్టి అసలైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి. ప్రజల ఇళ్లకు వెళ్లి SIR ఎన్యూమ రేషన్ ఫామ్ లను సరిగ్గా నింపడంలో సహాయం చేయాలి.ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.అదే సమయంలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివ రించాలి.సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు



## ఫోటో రైట్ అప్...

# సీసీ రోడ్డు పనుల ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగు నాయక్

నేరేడుచర్ల :మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :నేరేడుచర్ల మండలం బూరుగుల తండా గ్రామంలో రూ 5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ బానోత్ నాగు నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ల సహకారంతో ఎంజిఎన్ఆర్జిఎస్ నుండి నిధులు కాగా నేడు పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జ్యోతి వార్డ్ నెంబర్ బాలమణి సైదమ్మ గ్రామ శాఖ అధ్యక్షుడు అఖిల్ నాగు సైదా ఈశ్వర్ పాల్గొన్నారు.



# తరిగొప్పుల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

మన ప్రజాప్రతినిధి దినపత్రిక, తరిగొప్పుల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి,మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీమతి లకావత్ ధన్వంతి,ఆదేశాల మేరకుతరిగొప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు, వగలబోయిన యాదగిరి గౌడ్,ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని అక్కరాజపల్లి, సోలిపురం,గ్రామ శాఖ అధ్యక్షులు, నరసింహులు,దండం ప్రకాశం, అధ్యక్షతన,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పరిధిలో నిర్వహిస్తున్న SIR ప్రక్రియలో భాగంగా అక్కరాజుపల్లి,సోలిపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ.లు,అప్రమత్తంగా ఉండి ఓటర్ జాబితాను సరి చూసుకోవాలని,SIR ప్రక్రియలో భాగంగా అకారణంగా ఓట్ల తొలగింపు జరుగుతుందని కావున బిఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలని,వారికి దిశా నిర్దేశం చేయడం జరిగినది.అక్కరాజుపల్లి,సోలిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ.కి తరిగొప్పుల మండల పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం



మనప్రజాప్రతి నిధి//తాండూరు:టిఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులవి చిల్లర రాజకీయాలు వారిని చూసి తాండూరు ప్రజలు అసహ్యించుకుంటున్నారు డీసీసీ అధికార ప్రతినిధి, న్యాయవాది గోపాల్‌తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సృష్టించిన అనవసర వివాదం, చిల్లర రాజకీయాలను తాండూరు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని డీసీసీ అధికార ప్రతినిధి, న్యాయవాది గోపాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి పక్షపాతం లేకుండా అధికారులు పూర్తి పారదర్శకంగా డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారని తెలిపారు. గతంలో వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి రూపొందించిన జాబితా ఆధారంగా, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, అధికారుల సమక్షంలో బహిరంగంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించారని పేర్కొన్నారు.ఈ విధమైన పారదర్శక ప్రక్రియను కూడా ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు మీడియా దృష్టిని ఆకర్షించేందుకు అనవసర హంగామా చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలో పారదర్శక పాలన కొనసాగుతోందని, ఈ ఎంపిక కార్యక్రమమే అందుకు నిదర్శనమని అన్నారు.గత పాలనలో ప్రజలు బీఆర్ఎస్ నాయకుల రాజకీయాలకు తగిన సమాధానం ఇచ్చినా, వారి వైఖరిలో ఇప్పటికీ మార్పు కనిపించడం లేదని ఆయన విమర్శించారు. తాండూరు అభివృద్ధికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో అడ్డంకులు సృష్టించడం బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అలవాటుగా మారిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని గోపాల్ సూచించారు. తాండూరు అభివృద్ధికి ఆటంకం కలిగించే రాజకీయాలను వెంటనే విరమించి, స్థానిక ఎమ్మెల్యేకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

# గ్రామీణ ప్రతిభే మా బలం..

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. టీజీ టీ 20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మీడియాతో అనురాగ్ నల్గొండ నైట్స్ జట్టుపై ఉన్న పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి తెలంగాణకు గొప్ప క్రికెటర్లను అందించాలన్నదే తమ లక్ష్య మని స్పష్టం చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే పల్లా మీడియా తో మాట్లాడుతూ, తాను ఫిజిక్స్ విద్యార్థినని, న్యూటన్ యాక్షన్‌రియాక్షన్ సిద్ధాంతాలు తెలుసు.. ప్రస్తుతం రాజకీ యాల్లో ఉన్నాను.క్రికెట్‌ను మాత్రం క్రీడా స్ఫూర్తితోనే చూస్తాను.టీం ఎంపిక పూర్తైన తర్వాత కోచ్, మేనేజ్‌మెంట్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని,ఎలాంటి జోక్యం చేసుకోలేదు.డైరెక్టర్లు,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అనురాగ్,తారాసింగ్‌తో కూడిన బృందం జట్టును సమర్థంగా నడిపిస్తోందని ప్రశంసించారు.అనురాగ్ నల్గొండ నైట్స్ అన్ని విభాగాల్లో సమతూకంతో కూడిన బలమైన జట్టుగా ఉందని చెప్పారు.ఓపెనర్లు, బ్యాటర్లు,ఆల్‌రౌండర్లు,పేసర్లు,స్పిన్నర్లు,సమర్థంగా ఉన్నారు.జట్టుపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. తొలి లక్ష్యం ఫైనల్ ఫోర్‌లోకి చేరడమేనని, ప్రస్తుతం జట్టు మంచి స్థితిలో ఉందని పేర్కొన్నారు.టీజీ20 టోర్నమెంట్‌లో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని,ఆటగాళ్ల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు.ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించామని,స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ ఉన్న క్రీడాకారులనే ఎంపిక చేశామని తెలిపారు.ప్రతి మ్యాచ్‌కు వేలాదిగా ప్రేక్షకులు హాజరవడం ఈ టోర్నమెంట్ విజయానికి నిదర్శనమని చెప్పారు.తెలంగాణలోని జిల్లా స్థాయి క్రీడాకారులకు ఇది గొప్ప వేదికగా మారుతోందన్నారు.అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులతో పాటు గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు.ఈ అవకాశం నగరాలకే పరిమితం కాకూడదు.పల్లెల్లో దాగి ఉన్న అసలైన ప్రతిభ ప్రపంచం ముందుకు రావాలి.అదే అనురాగ్ నల్గొండ నైట్స్ ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశం.గ్రామీణ యువతకు పెద్ద వేదిక కల్పించి,తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లను తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,అన్నారు.గెలుపు,ఓటములు క్రీడలో సహజమని,గెలిస్తే ఆనందమే కానీ ఓడినా ఆటను ఆస్వాదించాలనే మనస్తత్వం ఉండాలని సూచించారు.తాను కూడా క్రికెట్ అభిమానినేనని,ఆటగాళు ఫలితం గురించి ఆలోచించకుండా తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని పిలుపునిచ్చారు.





# దాతల సేవలు మరువలేనివి





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, మద్దూరు, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజక వర్గం. సిద్దిపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యా యుడు,మాజీ ఎంపిటిసి, లద్నూరు వాస్తవ్యుడు పాఠశాలకు విచ్చేసి లక్ష రూపాయల విరాళం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవీందర్ కి,ఉపాధ్యాయుల సమక్షంలో లక్ష రూపాయల నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ..విశ్రాంత ఉపాధ్యా యుడు,మాజీ ఎంపిటిసి, లద్నూరు గ్రామ నివాసి అయినా సలేంద్రి యాదగిరి,సేవలను కొనియాడి,దాతల సేవలు పాఠశాలకు మరువలేనివి అని అన్నారు.అనంతరం ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల విద్యాధికారి వరదరాజు,పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్,ఉపేందర్, విష్ణుమూర్తి,రంగు రాజమల్లు గౌడ్,గ్రామ యువకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యా వేత్తలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి



మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:ఆర్డీవోకు కౌన్సిలర్ నామ స్రవంతి వినతిజహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీలలో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే వాటిని నిలిపివేసి ప్రభుత్వ భూములను రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నాలాలను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఇటువంటి ఆక్రమణల వల్ల భవిష్యత్తులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడి వాటిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా జహీరాబాద్ పట్టణంలోని అనేక అంగన్‌వాడీ కేంద్రాలు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా కేంద్రాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ భూములు, నాలాల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని నామ స్రవంతి ఆర్డీవోను కోరారు.

# ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం



మన ప్రజాప్రతినిధి ఆర్ సీ: కుత్బుల్లాపూర్ జూన్ 29:మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి ప్రతినిధులతో కలిసి కొంపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కే.పీ. వివేకానంద మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా మేడ్చల్ మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఢిల్లీలో కేంద్ర నాయకులతో సఖ్యతగా వ్యవహరిస్తూనే, రాష్ట్రానికి వచ్చాక భిన్నంగా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమని అన్నారు.ఎల్ అండ్ టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత దాని పురోగతి పూర్తిగా నిలిచిపోయిందని, అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు.మల్కాజిగిరి నియోజక వర్గం నుంచి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేయకుండా కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమ య్యారని పేర్కొన్నారు.మేడ్చల్ మెట్రో రైలు సాధన సమితి చేపట్టే ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెట్రో ప్రాజెక్టు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాస్వామ్య బద్ధంగా ఒత్తిడి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొంది స్తామని ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద తెలిపారు.

